ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి


కాలనీవాసులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ శ్రవణ్

మల్కాజిగిరి: ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కార్పొరేటర్ శ్రవణ్ అన్నారు. ఆదివారం కాలనీలో పర్యటించిన ఆయన విద్యుత్ అంతరాయం, దెబ్బతిన్న రోడ్లు, తదితర సమస్యలపై స్థానికులతో చర్చించారు. అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. సంబంధిత అధికారులతో కలిసి మరోసారి పర్యటించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాలనీ అధ్యక్షుడు రవీందర్, శ్రీనివాస్, రాజు, వెంకటేష్, హరి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి వృథా


నాచారం ఈఎస్ఐ ఆసుపత్రి వద్ద వృథాగా పోతున్న తాగునీరు

మల్లాపూర్ : నాచారంలో పలుచోట్ల తాగునీటి లీకేజీల పర్వం కొనసాగుతోంది. తాగునీరు రోడ్ల పాలవుతోంది. నీటి వృథాపై జలమండలి అధికారులు తగిన చర్యలు చేపట్టడం లేదనే విమర్శలు వెలువడుతున్నాయి. దీంతో నాచారం ఈఎస్ఐ ఆసుపత్రి ప్రధాన రోడ్డులో గత పదిరోజులుగా పైపులైన్ పగిలి తాగునీరు రోడ్డుపై ప్రవహిస్తోంది. దీనిపై జలమండలి అధికారులు స్పందించి లీకేజీలను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

అదనపు బాధ్యతలు.. అటకెక్కిన పర్యవేక్షణ!



13 మండలాలకు ఇన్‌చార్జ్ ఎంఈఓలు

- ఒక హెచ్‌ఎంకు ఆరు మండలాలు
- మరో హెచ్‌ఎంకు ఏడు మండలాలు
- మందగిస్తున్న ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల పర్యవేక్షణ.. విద్యా ప్రగతి పనులు
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఏర్పడినప్పటి నుంచి ఇలానే...
- పట్టించుకోని విద్యాశాఖ.. ఇబ్బందుల్లో పాఠశాల ప్రగతి
- జిల్లాలో 1500 ప్రైవేట్, 507 ప్రభుత్వ పాఠశాలలు

సాక్షి, సిటీబ్యూరో: మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల పర్యవేక్షణ, విద్యా ప్రగతిని సమీక్షించే మండల విద్యాశాఖ అధికారులు బాధ్యతలు నిర్వహిస్తున్న వారే ఉండటంతో నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. జిల్లాలో మొత్తంగా 15 మండలాలు ఉండగా, ఉప్పల్, బాలానగర్ మండలాలు మినహాయించి, మిగతా 13 మండలాలకు ఇద్దరు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఇన్‌చార్జ్ ఎంఈఓలుగా ఆరు నుంచి ఏడేసీ మండలాల బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. రెండు మండలాలకు నియమితులైన ఇద్దరు ఎంఈఓలు కూడా సాధారణ బదిలీల్లో భాగంగా ఇటీవల బాధ్యతల్లో చేరారు. మరో వైపు హెచ్‌ఎంలు ఇన్‌చార్జ్ ఎంఈఓలుగా తాను పని చేస్తున్న పాఠశాలతో పాటు ఆరుకు పైగా మండలాల్లో విద్యాశాఖ బాధ్యతలను నిర్వహించటం తలకు మించిన భారంగా మారుతోంది.

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 13 మండలాలకు ఇద్దరు ఇన్‌చార్జ్ ఎంఈవోలు విధులు నిర్వర్తిస్తున్నారు. ఒక్కో ఇన్‌చార్జ్ ఎంఈఓ ఆరు నుంచి ఏడు మండలాల బాధ్యతలను నిర్వహిస్తుండటంతో వారికి తలకు మించిన భారంగా మారుతోంది. దీనికి సొంత పాఠశాల బాధ్యతలను కూడా చూసుకోవాల్సి రావటం కష్టతరంగా మారుతోంది.
- కీసర పాఠశాల ప్రధానోపాధ్యాయులు శశిధర్ ఇన్‌చార్జ్ ఎంఈఓగా ఆరు మండలాలు కీసర, ఘట్‌కేసర్, కాప్రా, మేడిపల్లి, మల్కాజిగిరి, అల్వాల్ బాధ్యతలు చూస్తున్నారు.
- తూముకుంట ప్రధానోపాధ్యాయురాలు వసంతకుమారి ఏడు మండలాలైన మేడ్చల్, శామీర్‌పేట, మూడుచింతలపల్లి, కుత్బుల్లాపూర్, బాచుపల్లి, దుండిగల్, కూకట్‌పల్లి బాధ్యతలను నిర్వహిస్తున్నారు.
- దీంతో విద్యా ప్రగతి కుంటుపడుతుందన్న విమర్శలు వ్యక్తమవుతున్నారు. ఈ నేపథ్యంలోనే మండలానికి ఒక ఎంఈఓ నియామకంపై విద్యాశాఖ చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

పేరుకుపోయిన సమస్యలివీ...

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 1500 ప్రైవేటు పాఠశాలలు, 507 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. డొనేషన్లు, అధిక ఫీజులు వసూళ్లతోపాటు బడిలోనే పాఠ్య, నోట్ పుస్తకాలు, స్కూల్ దుస్తుల విక్రయాలు ఇష్టమొచ్చిన ధరలతో విక్రయిస్తున్నారు. ఈ విషయంలో విద్యాశాఖ నియంత్రణ లేకుండా పోతోంది. అలాగే విద్యాశాఖ అనుమతి లేకుండా పదుల సంఖ్యలో ప్రైవేట్ పాఠశాలలు నడుస్తున్నా పట్టించుకోని పరిస్థితి నెలకొంటోంది. ఇరుకైన గదులు, బహుళ అంతస్తు భవనాల్లో ఎలాంటి భద్రత చర్యలు లేకుండా కొనసాగుతున్న ప్రైవేట్ పాఠశాలలను విద్యాశాఖ నియంత్రించ లేకపోతోంది. ఆట స్థలాలతో పాటు ఏదైనా ప్రమాదం జరిగినా... అగ్ని ప్రమాదాలు సంభవించినా.. నివారణ చర్యలు తీసుకోవటానికి వీలులేకుండా ఉన్న భవనాల్లో ప్రైవేట్ పాఠశాలలు కొనసాగుతున్నా పట్టించుకునే నాథులే కరవయ్యారు.

- ప్రభుత్వ పాఠశాలల్లో చాలా చోట్ల ఉపాధ్యాయులు సమయపాలన పాటించడం లేదు. బయోమెట్రిక్ లేకపోవడంతో ఆలస్యంగా విధులకు హాజరవుతున్నారనే ఆరోపణలున్నాయి. ఇన్‌చార్జ్ ఎంఈవోలు పాఠశాల సముదాయ సమావేశాలు, మండల, జిల్లా సమీక్ష సమావేశాలకు వెళ్లాల్సి ఉండటంతో తనిఖీలు నామమాత్రంగా నిర్వహిస్తున్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై ఒకటిన్నర నెల దాటినా ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు అందని పరిస్థితి నెలకొంది.
- మధ్యాహ్న భోజన పథకంపై పర్యవేక్షణ లేక నాణ్యత లోపిస్తోంది. మన బడి-మన పల్లె-మన బస్తీ, అమ్మ ఆదర్శ కమిటీల అధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చేపడుతున్న ప్రగతి



పనుల పురోగతి ఆందోళన కలిగిస్తోంది. తొలిమెట్టు, ఉన్నతి వంటి కార్యక్రమాల అమలుపై నిర్లక్ష్యం కనిపిస్తోంది. విద్యార్థుల్లో నానాటికీ సామర్థ్యాలు పడిపోతున్నాయి. విద్యాప్రగతి లేని చోట ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం లేదు.

ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం



జిల్లాలోని 13 మండలాల్లో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఇన్‌చార్జ్ ఎంఈవోలుగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ విషయమై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం. పాఠశాలలపై పర్యవేక్షణలో ఎలాంటి ఇబ్బంది లేదు. ఎంఈవోలు తమ పరిధిలోని పాఠశాలల్లో తనిఖీలు నిర్వహిస్తున్నారు. విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు కృషి చేస్తున్నాం.

– ఐ.విజయకుమారి, డీఈవో, మేడ్చల్-మల్కాజిగిరి

కార్పొరేటర్‌కు సన్మానం


సన్మానిస్తున్న గంగపుత్ర సంఘం సభ్యులు

మౌలాలి : చంద్రగిరి కాలనీలో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో జరిగిన బోనాల పండుగకు హాజరైన మౌలాలి కార్పొరేటర్ సునీతాశేఖర్‌యాదవ్, గంగపుత్ర సంఘం అధ్యక్షుడు రాజు, మౌలాలి కార్పొరేటర్ సునీతాశేఖర్‌యాదవ్‌ను ఘనంగా సన్మానించారు. గంగపుత్ర సంఘం సభ్యులు పాల్గొన్నారు.

కోదండరాంను కలిసిన టీజేఎస్ నేతలు


టీజేఎస్ అధ్యక్షులు కోదండరాంను సన్మానిస్తున్న దృశ్యం

అల్వాల్ : మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా టీజేఎస్ నేతలు ఆదివారం స్నేహితుల దినోత్సవం సందర్భంగా టీజేఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాంను కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. టీజేఎస్ నాయకులు ఏరుకుల దయాకర్, రెడ్డిపల్లి శ్రీనివాస్, దయాకర్‌గౌడ్, ఆనంద్‌కుమార్‌గౌడ్ పాల్గొన్నారు.

మహనీయుల ఆశయసాధనకు కృషి చేయాలి


నివాళులర్పిస్తున్న స్థానిక నేతలు

మల్లాపూర్ : మహనీయుల ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కాంగ్రెస్ నేత వీఎస్. ప్రకాష్‌రెడ్డి అన్నారు. ఆదివారం నాచారం ఎర్ర కుంటలో డాక్టర్ బీఆర్.అంబేడ్కర్,బాబుజగ్జీవన్‌రాం చిత్రపటాలకు పూలమాలలు వేసే కార్యక్రమం 191 ఆదివారానికి చేరింది. ఐలేని మహేష్, గద్ద క్రాంతి కిషోర్, చిలుక నరేష్, శ్రీనివాస్‌రెడ్డి, ఉమా తదితరులు పాల్గొన్నారు.

ఫామ్‌హౌస్‌లో యువకుడి అనుమానాస్పద మృతి


మృతుడు సందీప్‌రెడ్డి

కీసర: ఫామ్‌హౌస్‌లో ఓ యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య సమాచారం మేరకు... యాద్గార్‌పల్లి గ్రామ పరిధిలోని సిద్ధార్థ ఫామ్‌హౌస్‌లో శనివారం రాత్రి పార్లేజీ కంపెనీలో పనిచేస్తున్న 12 మంది ఉద్యోగులు గెట్ టు గెదర్ పార్టీ ఏర్పాటు చేసుకున్నారు. స్నేహితుల దినోత్సవం సందర్భంగా పార్టీ కోసం రాయల్ స్టాగ్ విస్కీతో పాటు కింగ్‌ఫిషర్ బీర్ల కార్టన్‌ను తీసుకొచ్చారు. వీరిలో రాగిడి సందీప్‌రెడ్డి(29) స్విమ్మింగ్ పూల్‌లో మునిగి మృతి చెందాడు. ఆదివారం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. స్విమ్మింగ్‌పూల్‌లో నాచు పట్టకుండా కెమికల్ కలుపుతారని.. మద్యం మత్తులో ఆ నీటిని తాగి మరణించి ఉంటాడా అని పోలీసులు అనుమానిస్తున్నారు. పెద్దపల్లి జిల్లాలోని జిల్లికుంట గ్రామానికి చెందిన సందీప్‌రెడ్డి కాప్రాలోని ఎల్లారెడ్డిగూడలో ఉంటూ పార్లేజీ డిస్ట్రిబ్యూటర్‌గా పని చేస్తున్నాడు. తోటి ఉద్యోగులతో ఏమైనా గొడవపడి చనిపోయాడా అనే కోణంలో విచారణ కొనసాగుతోంది.

ఆకట్టుకున్న కూచిపూడి నృత్య ప్రదర్శన


ఉప్పల్ మినీ శిల్పారామంలో ఆదివారం నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సుధామాల శిష్యబృందంచే నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శన అలరించింది. – ఉప్పల్

శాకంబరిగా అమ్మవారి దర్శనం



గౌతంనగర్ : ఆషాఢమాసం చివరిరోజు సందర్భంగా ఆదివారం వాణీనగర్‌లోని విజయ వినాయక ఆలయంలో

చండీహోమం



అల్వాల్ : బొల్లారం కట్టియ టెంపుల్‌లో చండీహోమం నిర్వహించారు. ఆదివారం జరిగిన కార్యక్రమానికి కార్పొరేటర్ రాజ్‌జితేంద్రనాథ్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. రుత్వికులు శశిధర్‌శర్మ, స్థానికులు బొబ్బిలి సురేందర్‌రెడ్డి, లోకనాథం, విజయ్‌కుమార్, కిరణ్‌కుమార్, రాజు, మోహన్‌రావు, హరిబాబు, రాజ్‌కుమార్, ఉదయ్‌కుమార్, బీమ్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

పేకాట నిందితుల రిమాండ్

ఉప్పల్ : గుట్టు చప్పుడు కాకుండా పేకాడుతున్న 10 మందిని ఆదివారం ఉప్పల్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఉప్పల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రామంతాపూర్‌లోని కేసీఆర్ నగర్‌లో శనివారం పేకాడుతుండగా.. స్థానికుల సమాచారం మేరకు ఉప్పల్ పోలీసులు దాడిచేసి పదిమందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ. 72,300 నగదు, 10 మొబైల్ ఫోన్లు, ప్లేయింగ్ కార్డ్స్ 4 బాక్సులు స్వాధీనం చేసుకున్నామని, నిందితులను రిమాండ్‌కు తరలించామన్నారు.

వృద్ధురాలి గొలుసు స్నాచింగ్

మేడ్చల్‌రూరల్: ఇంటి వద్ద ఉన్న వృద్ధురాలి వద్దకు లోన్ ఇస్తామంటూ వచ్చిన గుర్తుతెలియని వ్యక్తులు మహిళను మాటల్లో పెట్టి తన మెడలోని బంగారు గొలుసుతో పరారయ్యారు. ఈ సంఘటన మేడ్చల్ మండలంలోని డబిల్‌పూర్ గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం గుళ్లయ్యగారి సుక్కమ్మ(60) ఇంటి వద్ద ఉంటుంది. కుమారుడు బేకరి షాప్ నిర్వహిస్తున్నాడు. ఆదివారం మధ్యాహ్నం సుక్కమ్మ ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు బైక్‌పై వచ్చి మీకు లోన్ ఇస్తామంటూ మాయమాటలు చెబుతూ ఒక్కసారిగా ఆమె మెడలో ఉన్న మూడు తులాల బంగారు చైన్‌ను లాక్కుని బైక్‌పై పరారయ్యారు. బాధితురాలి అరుపులతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సమైక్యతకు ప్రతీక స్నేహ బంధం


ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి ఫ్రెండ్‌షిప్ బ్యాండ్ కడుతున్న కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి


ఉప్పల్ ఐ ఫోకస్‌లో..

మల్లాపూర్ : కుల,మత బేధం లేకుండా సమైక్యతకు ప్రతీక స్నేహ బంధం అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం స్నేహితుల దినోత్సవం సందర్భంగా మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఫ్రెండ్‌షిప్ బ్యాండ్స్ కట్టుకుని స్వీట్లు తినిపించుకుని శుభాకాంక్షలు చెప్పుకున్నారు.

అశోక్‌నగర్‌లో ..

మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డికి అశోక్‌నగర్‌కు కాంగ్రెస్ పార్టీ నేతలు శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, జోస్, కాలేరు నవాస్ తదితరులు ఫ్రెండ్‌షిప్ బ్యాండ్స్ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. మల్లాపూర్ వాకింగ్ డీర్స్ వాకర్స్


కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డికి.. కాంగ్రెస్ నేతలు

ఒక్కరికొకరు బ్యాండ్లు కట్టుకున్నారు.

ఉప్పల్ : ఉప్పల్ ఐ ఫోకస్ సంస్థలో ఆదివారం అంతర్జాతీయ ఫ్రెండ్స్‌షిప్ డే సందర్భంగా యువతులు కేరింతల మధ్య నిర్వహించుకున్నారు. ప్రతి ఏటా 'మైత్రి వారధి' పేరుతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు వివరించారు.


చిలుకానగర్ ఆలయంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, తదితరులు


బోనాలతో మహిళలు

మందకృష్ణ పోరాటంతోనే ఎస్సీ వర్గీకరణ


రామంతాపూర్‌లో..


మంద కృష్ణ చిత్రానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

మల్కాజిగిరి: మందకృష్ణ పోరాటంతోనే ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందని ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి లక్ష్మణ్ మాదిగ అన్నారు. మల్కాజిగిరి చౌరస్తాలో మాదిగ సంఘం నాయకులు మంద కృష్ణమాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 30 ఏళ్ల పోరాటంలో ఎన్నో ఆటుపోట్లు ఎదురయ్యాయని, బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మోదీ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాంచందర్‌మాదిగ, జంగరాజు, వినయ్, నర్సింగరావు, శివ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ సేవా సంఘం హర్షం..

రామంతాపూర్ : వర్గీకరణకు సుప్రీంకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినందుకు రామంతాపూర్ భరత్‌నగర్ ఎస్సీ మాదిగ సేవా సంఘం ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణకు అలుపెరుగని పోరాటం చేసి సాధించిన ఘనత మందకృష్ణకే దక్కుతుందన్నారు. ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. సంఘం చైర్మన్ వంగూరు సత్యనారాయణ, అధ్యక్షుడు రాపోలు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్, కోశాధికారి నర్సింగరావు సలహాదారులు పాల్గొన్నారు.

వర్గీకరణ చరిత్రాత్మకం..

మల్లాపూర్ : ఎస్సీ వర్గీకరణపై సుప్రీంతీర్పు చరిత్రాత్మకమని పలువురు నేతలు కొనియాడారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీం తీర్పుపై హర్షం వ్యక్తం చేస్తూ.. మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్‌లోని బాబు జగ్జీవన్‌రామ్, డాక్టర్ బీఆర్.అంబేడ్కర్, విగ్రహాల వద్ద మల్లాపూర్ ఎన్టీఆర్‌నగర్ దళిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంబరాలు చేసుకుని నివాళులర్పించారు. చైర్మన్ కుమార్, వైస్ చైర్మన్ నర్సింహా, అధ్యక్షులు రమేష్, ప్రధాన కార్యదర్శి సోములు, యాదగిరి, చంద్రం, రాజు, ఆనంద్, దయానంద్ తదితరులున్నారు.

నాచారంలో...

నాచారం అంబేడ్కర్ విగ్రహం వద్ద ఎస్సీవర్గీకరణ తీర్పుపై హర్షం వ్యక్తం చేస్తూ.. నాచారంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద అధ్యక్షులు నర్సింగ్‌రావు, కార్యదర్శి చిన్న ఆధ్వర్యంలో సంబరాలు చేసుకున్నారు. నర్సింగ్‌రావు, రాధాకృష్ణ, ప్రమోద్, మహారాజ్, వెంకన్న, రాజు, రెబెల్ రాజు, భాస్కర్, గొడెల్లి రాకేష్, హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.


నాచారంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద..

ముగిసిన బోనాల ఉత్సవాలు


ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మేయర్ తోటకూర అజయ్‌యాదవ్


బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

బోడుప్పల్ : చెంగిచర్లలోని పలు అమ్మవారి ఆలయాల్లో ఆదివారం బోనాల ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. పోచమ్మ అమ్మవారి ఆలయంలో మేయర్ తోటకూర అజయ్‌యాదవ్, డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతికిశోర్‌గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. నగర ప్రజలు ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నామని తెలిపారు. కార్పొరేటర్లు పోగుల నర్సింహారెడ్డి, కొత్త చందర్‌గౌడ్, బింగి జంగయ్యయాదవ్, నేతలు రంగ బ్రహ్మన్నగౌడ్, కొత్త సుశాంత్‌గౌడ్, కొత్త ప్రభాకర్‌గౌడ్, కుర్రి శివశంకర్, విక్రమ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు..

బోడుప్పల్: మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి చెంగిచర్ల పోచమ్మ ఆలయంలో బోనాల ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. బీఆర్ఎస్ అధ్యక్షుడు మంద సంజీవ్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ కొత్త రవిగౌడ్ పాల్గొన్నారు.

నార్త్ అల్వాల్ సొసైటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదానం..

అల్వాల్ : బోనాల పండుగ సందర్భంగా నార్త్ అల్వాల్ సొసైటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో మచ్చబొల్లారం బతుకమ్మ పార్కులో జీహెచ్‌ఎంసీ అల్వాల్ సర్కిల్ కార్మికులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఎంహెచ్‌వో మంజుల, అసోసియేషన్ ప్రతినిధులు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఏఎస్ఎఫ్ కార్మికులు, అసోసియేషన్ సభ్యులు మహేందర్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్‌లో బోనాలు..

ఉప్పల్ : ఉప్పల్‌లో నిర్వహించిన బోనాల పండగ సంబరం అంబరాన్నింటింది. ఆదివారం మహిళలు అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి దంపతులు, చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ దంపతులు, స్థానిక నాయకులు అశోక్‌గౌడ్, కాలనీవాసులు పాల్గొన్నారు.



సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9912220376 9912220571
9912225470 9505507657